మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 27 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7

## నష్టపోయిన పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్

4 లో





# పకడ్బందిగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

## కరీంనగర్ కలెక్టర్ కర్ణన్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 26 (మనం న్యూస్):ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌లు ఓటర్ జాబితాలో ఎఫ్ఎల్‌సి, పిఈటీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కర్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అన్ని అసెంబ్లి నియోజక వర్గాలకు రిటర్నింగ్ అధికారుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని గుర్తించిన అన్ని పోలింగ్ కేంద్రాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆసుపత్రులు, దేవాలయాలు, మస్జీద్, గురుద్వారాలు మినహా ప్రభుత్వ భవనాల్లోనే పోలింగ్ కేంద్రాలు ఉండేలా చూడాలని, ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట ప్రైవేటు పాఠశాలను గుర్తించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఒకే స్థానంలో ఎక్కువ కాలం నుండి ఉన్న ఈఆర్‌ఓలకు స్థానచలనం కల్పించడం జరుగుతుందని, అర్బన్, రూరల్ ఏరియాల్లో ఎన్నికల విధుల కొరకు విద్యావాలంటీర్లు, కార్పోరేషన్ టాక్స్ కలెక్టర్లు, ఆశా, హెల్త్ వర్కర్, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశాలు, పంచాయితి సెక్రటరీలు, విఆర్‌ఓలను వినియోగించుకోవాలని సూచించారు. డెలిషన్ జాబితాను మరోసారి సరిచూసుకొని తుదిజాబితాను సిద్ధం చేయాలన్నారు. అనెగ్జర్ 1, 2, 3, 4లను ప్రత్యక్షంగా పరిశీలించి మూడు రోజుల్లోగా పంపించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. మార్చబడిన పోలింగ్ కేంద్రాల వివరాలను అందించాలని తెలిపారు. టాం టాం, మైక్, కళాజాతాల ద్వారా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికొట్టే విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలన్నారు. గరుడ యాప్‌లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈఆర్‌ఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు జి.వి. శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, జట్పి సిఈఓ ప్రియాంక కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు ఆనంద్ కుమార్, హరిసింగ్‌లు, డిఆర్డిఓ శ్రీలత, మున్సిపల్ కమీషనర్ సేవాఇస్లావత్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పంటలు నాశనమై రైతన్నలు విలపిస్తుంటే

# బీఆర్ఎస్ సంబరాలు సిగ్గుచేటు

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 26 ( మనం న్యూస్ ): అకాల వర్షాలతో రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంటలు నేలరాలుతుంటే రైతులను పరామర్శించాల్సిన బిఆర్ఎస్ మంత్రులు, నాయకులు ప్లీనరీల పేరిట సంబరాలు చేసుకుంటూ నృత్యాలు చేయడం సిగ్గు చేటని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఏం సాధించారని బీఆర్ఎస్ నాయకులు అర్భాటాలు చేస్తున్నారని, రైతులు దుఃఖంలో ఉంటే బీఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బుధవారం జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం బట్టేపల్లి గ్రామంలో అకాల వర్షాలకు నష్టపోయిన వరి పొలాలను పరిశీలించిన ఆయన, అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ తూకం వేయడం ఆరంభించిన దాఖలాలు లేవన్నారు. తేమ శాతం వచ్చిన తర్వాత కూడా తూకం వేయకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు.అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన సమయంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్భాటాలు చేయడంతో అధికారులు సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే చీడ, పీడలతో పంట దిగుబడి సగానికి సగం తగ్గిపోయిందన్నారు. సమయాను కూలంగా ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా అధికారులతో మాట్లాడితే తూకం వేస్తామనీ చెప్పడమే కానీ ప్రారంభించిన దాఖలాలు లేవని తెలిపారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభించి, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించి ఆదుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడిన కేటీఆర్



సిరిసిల్ల,ఏప్రిల్26( మనం న్యూస్): ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలపైన మంత్రి కె. తారక రామా రావు సిరిసిల్ల జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో పాటు, జిల్లా ఎస్పీ, అఖిల్ మహాజన్ మరియు జిల్లా వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి కేటీఆర్ జిల్లాలోని పరిస్థితులపైన వివరాలు తీసుకున్నారు. అనుకోకుండా కురిసిన ఈ అకాల వర్షాల వలన నష్టపోయిన జిల్లా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. రైతులు అందోళన చెందవద్దని కోరారు. జిల్లా అధికారులతో మాట్లాడి సమాచారం తీసుకున్న అనంతరం, జిల్లా అధికార యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా అధికారులతో పార్టీ ప్రజాప్రతినిధులంతా రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు భరోసా ఇవ్వాలని కేటీఆర్ వారికి సూచించారు.

## తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం

### యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీనుబాబు



మంథని,ఏప్రిల్ 26 మనం న్యూస్ : మంథని మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీనుబాబు బుధవారం సందర్శించారు. మార్కెట్ యార్డ్ చుట్టూ తిరిగి తడిసిన వడ్ల నిల్వలను పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనుబాబు మాట్లాడుతూ ఆకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కాంటలను ఏర్పాటు చేసి తక్షణమే మిల్లర్లకు తరలించాలన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేలా అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నా రు. తాలు పేరుతో తూకం ఎక్కువ వేసి రైతులను మోసం చేయొద్దని రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సెగ్గం రాజేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### ముత్తారం మండల పరిధిలో ముత్తారం ఎఫ్పిఓ ఆధ్వర్యంలో

## కిష్టంపేటలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



ముత్తారం,ఏప్రిల్ 26 మనం న్యూస్ : ముత్తారం మండల పరిధిలో వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ మంథని నిర్వాహణలో నాబార్డ్ సహకారంతో నడపబడుతున్న ముత్తారం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ముత్తారం వారు యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ముత్తారం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో మనోహర్‌రెడ్డి కిష్టంపేట గ్రామంలో ప్రారంభించడం జరిగింది సర్పంచ్ కాసర్ల తిరుపతిరెడ్డి తో కలిసి ఘనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లు,సీఈవో పెద్దపల్లి జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు రేఖ రూరల్ డె వలప్మెంట్ సొసైటీ సీఈవో రజిత రవి,ముత్తారం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ డైరెక్టర్లు చింతిరెడ్డి బండరాజురెడ్డి,సీఈవో అమ్ము శ్రీనివాస్,గూడెం సర్పంచ్ ఎల్లస్వామి,కిష్టంపేట,గ్రామ రైతులు హ మాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో

## టిటిడి దేవస్థానంచే ప్రత్యేక కార్యక్రమాలు



వీణవంక-ఏప్రిల్ 26(మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ తిరుమల తిరుపతిదేవస్థానములు, ధర్మప్రచారపరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గత మంగళవారం ఆలయంలో ఉపన్యాసం, రామాయణం, నరెడ్ల సదయ్య భక్త బృందంచే భజన,బుధవారం భగవద్గీత పై సత్యానందస్వామిచే ఉపన్యాసం, మహాభారతపఠనం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు, నరసింహచార్యులు తెలిపారు. అలాగేగురువారం భగవద్గీత, భజన, శుక్రవారం కుంకుమపూజ, హరికథ, సంగీతం,శనివారం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులచే హరికథ, సంగీతం, స్థానిక కళాకారులచే భజనలు నిర్వహించబడుతాయని అన్నారు.అలాగే బుధవారం గోవిందామాల దీక్ష స్వాములకు నాంజనార్ధన్‌స్వామి పద్మ దంపతులు దాతలుగా వ్యవహరించి అన్నదానం చేశారని తెలిపారు. ఆలయంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలకు అందరూ పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన మున్సిపల్ చైర్‌పర్సన్

### రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



రామగిరి,ఏప్రిల్ 26 మనం న్యూస్ : రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్యదైవం శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి కొలుపు ఉత్సవాల్లో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా మహిళలతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి దీవెనలు ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆమెను గౌడ కులస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్ద మేడగోని రాజీర్-శ్యామల, సర్పంచ్ బడికెల విజయ-శ్రీనివాస్,ఎంపిటిసి మేడగోని ఉమ -రాజయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జీ బర్ల కుమార్,నాయకుల రోడ్డ శ్రీనివాస్,తుమ్మల అశోక్,వెల్పుల కుమార్,గొర్రె రవి,రామిండ్ల దుర్గయ్య, రామిండ్ల సునీల్,గొర్రె నాగరాజు,చిన్నపెల్లి వెంకటేష్,నల్ల అనిల్,రత్నం అశోక్‌లతో పాటు గౌడ కులస్థులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

### కెసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా ఉటుంది

### ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



వీణవంక-ఏప్రిల్ 26(మనంన్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ప్రభుత్వ విప్ ,శాసనమండలి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చల్లూరు,కోర్కల్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి పంట ధాన్యం చేతికి వచ్చిన సమయంలో అకాలవర్షాలతో ధాన్యం తడిసి పోతుందని, గిట్టుబాటు ధర పలుకదని రైతులు ఆవేధన చెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి, మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, సర్పంచ్‌లు పొదిలి జ్యోతి రమేష్, మర్రి వరలక్ష్మిస్వామి,ఎంపిటీసీ సవిత మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విప్లవ పంథాలోనే ప్రజా పోరాటాలు నిర్మించాలి

### జనశక్తి నేత కూర రాజన్న




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26 (మనం న్యూస్): ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలపై నిర్బంధం తీవ్రతరమైన నేపధ్యంలో విప్లవ పంథాలోనే ప్రజా పోరాటాలు నిర్మించాల్సిన అవసరముందని సిపిఐ ఎంఎల్ జనశక్తి నేత కూర రాజన్న అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో అరుణోదయ సీనియర్ కళాకారుడు కొమురన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రస్తుతం పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు గ్రామస్థాయి నుంచి ప్రజా ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్న మద్యాన్ని గ్రామాల్లోని తరిమేసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి ఉందన్నారు. దేశంలో కొనసాగుతున్న పాలకవర్గాలు సమస్యలను పరిష్కరించలేవని బడా పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తూ ప్రజలపై నిర్బంధాన్ని కొనసాగిస్తూనే ఉంటాయన్నారు. ప్రజా సమస్యలను పార్లమెంటరీ రాజకీయాలు పరిష్కరించ లేకపోతున్నాయన్నారు. ప్రజలు ఎంచుకున్న విప్లవ పంథాలోనే పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జివి.చలపతిరావు మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రజల పక్షాన మాట్లాడే కమ్యూనిస్టులను టార్గెట్ చేస్తున్నాయన్నారు. విస్తృతంగా ప్రజలను పోరాటాల్లో భాగస్వాములను చేయడం ద్వారా పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టే పరిస్థితి ఉంటుందని విప్లవశక్తులన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు విమలక్క మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా సభకు అనుమతి కోరితే వేధింపులకు గురి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు శరణ్యమన్నారు. ఏఐఎఫ్‌టియు నాయకులు గుర్రం విజయ్ కుమార్ తో పాటు పలువురు నాయ కులు ప్రస్తుతం పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలను తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో సంతోష్ శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అనసూయ, గోవర్ధన్, సాయికుమార్, లక్ష్మీదేవి, మోహన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి



కొత్తపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్): జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలంలోని చర్ల బూత్కూర్, ముగ్ధుంపూర్, దుర్శేడు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రతినిధి బృందంతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత 15 రోజుల నుండి వరి ధాన్యం దిగుబడి వస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికార యంత్రాంగం కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడం, ప్రారంభించిన చోట కొనుగోళ్లు జరుపకపోవడంతో అకాల వర్షాలకు రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారన్నారు. అట్టహాసంగా ప్రారంభించి కొనుగోళ్లు మరిచారని, జిల్లాలోని అధికార యంత్రాంగం పరోక్షంగా మిల్లర్లకు మద్దతు పలుకుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా మిల్లులకు పంపిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాల్సిన మిల్లర్లు కొర్రీలు పెడుతూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మద్దతు ధర కన్నా ధాన్యాన్ని తక్కువ ధర కొనుగోలు చేస్తున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం,అధికార యంత్రాంగం స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మరిన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున సెంటర్లో రైతులకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు సెంటర్లో పరదాలు, సుతిలి,మంచినీటిసౌకర్యం, టెంటు సమకూర్చాలన్నారు.హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు.కొనుగోళ్లు వేగవంతం చేయని పక్షంలో రైతాంగాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వాసుదేవరెడ్డి, జిల్లా నాయకులు ఇజ్జిగిరి తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, రైతు నాయకులు సిహెచ్.సదయ్య, మహేందర్, సత్తయ్య, మల్లేశం, వీర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



ఇల్లంతకుంట, ఏప్రిల్ 26 (మనం న్యూస్): హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహించనున్న ఛలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్‌ను హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సావనపల్లి రాములు మండలంలోని ముస్కాన్‌పేట గ్రామంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిరవేణి అంజి, జుట్టు బాబు, దాసరి రమేష్, పరుశరాములు, మచ్చ నర్సయ్య, రాజు, కనకయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సెయింట్ జార్జ్ విద్యార్థులకు చోటు



కొత్తపల్లి, ఏప్రిల్ 26 (మనం న్యూస్): సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు హనిరుధ్(8వ) 1 నుండి 100 వరకు గల స్క్వేర్స్‌ను 2 నిమిషాల 34 సెకండ్లలలో అత్యంత వేగంగా రాసాడు. సాయ్ రోహన్ పీరియాడిక్ టేబుల్ లోని ఎలిమెంట్స్ సింబల్స్ 1 నిమిషం 40 సెకండ్ల లో రాసి రికార్డ్ సృష్టించాడు. లక్ష్మిప్రసన్న క్యూబ్స్ (1-50)1 నిమిషం 40 సెకండ్లలలో వాయిస్ రికార్డ్ సృష్టించింది.ఈ ముగ్గురు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికారడ్స్ లో చోటు సంపాదించుకున్నారు.ఈ సంధర్బంగా సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రదర్శన కనబరిచి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికారడ్స్ లో చోటు సంపాదించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. తదుపరి విద్యార్థులకు శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయురాలు ఫాతిమాను ప్రత్యేకంగా అభినందించారు.

## మానకొండూరు పండితులకు పురస్కారాలు



మానకొండూరు, ఏప్రిల్ 26 (మనం న్యూస్): ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన కరీంనగర్ జిల్లా మానకొండూరుకు చెందిన పండితులు విశిష్ట పురస్కారాలు అందుకున్నారు. ఆది శంకరాచార్య జయంతోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని శంకర జయంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తెలుగు ఉభయ రాష్ట్రాల్లోని ప్రముఖ పండితులకు బుధవారం పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా మానకొండూరు మండలానికి చెందిన అవునూరి నాగరాజు శర్మకు పురోహిత రత్న, చౌదరి మఠం వినోద్ శాస్త్రికి పురోహిత విభూషణ రత్న, నమిలికొండ రమణాచార్యులకు శతాధిక ప్రతిష్టాపన భాస్కర పురస్కారాలను అందించారు. మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్తు చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ బీసీ కమిషన్ నూలి శుభప్రద్ పటేల్, ఉప్పల్ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, దైవజ్ఞశర్మలు ముఖ్య అతిథులుగా హాజరైనా ఈ కార్యక్రమంలో పురస్కారాలను అందించి ఘనంగా సన్మానించారు.

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

### రైతు సంఘం మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి




చిగురుమామిడి, ఏప్రిల్ 26 (మనం న్యూస్): అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం చిగురుమామిడి మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలోని దాదాపు అన్ని గ్రామాల్లోని పంటలు అకాల వర్షాలకు నాశనమయ్యాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు కురిసిన వర్షాలకు మండలంలోని మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, వరి పంటలతో పాటు మామిడి, కూరగాయల తోటలకు తీవ్ర నష్టం వాటిల్లి రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కొనుగోలు సెంటర్లు ప్రారంభించి వారం రోజులు గడిచినప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడంతో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ కారణంగా కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోయి వర్షానికి నీటి పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి అన్నదాతలకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి రామకృష్ణారావు ఆర్థిక సహాయం



మానకొండూర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకు రాజారాం కుటుంబానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి. రామకృష్ణారావు బాసటగా నిలిచారు. బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, కుటుంబానికి సహాయంగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పారునంది కిషన్, గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రవీణ్ , సీనియర్ నాయకులు కల్వల రవి తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యానా రాయణ

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



తిమ్మాపూర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్): పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో బుధవారం రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు భారీ ధర్నా చేపట్టారు. ఈ సంద ర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో వడగళ్ల వానలతో నష్టపోయిన రైతాంగాన్ని పలకరిస్తే కన్నీటి పర్యంతం అవుతున్న ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందని తెలిపారు.గత నెలలో జిల్లా పర్యటనకు వచ్చిన సిఎం కేసీఆర్ వడగళ్ళ వానలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని 10వేలు పరిహారం అందిస్తామని ప్రకటించినప్పటికీ నేటికి ఒక్క రూపాయి రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ వెంటనే రైతులను ఆదుకోకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతుల కు మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి, ఎస్. ఎల్ గౌడ్ లతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేనేత ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ నియామకం



కరీంనగర్,ఏప్రిల్26 (మనం న్యూస్): జాతీయ చేనేత ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నేత బజార్ అధ్యక్షులు కొత్తపల్లి పట్టణానికి చెందిన మంచికట్ల కోటేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నందాల శివచంద్ర ప్రసాద్,కోశాధికారి గా ఆడెపు సంపత్‌లు నియామకమయ్యారు. ఈ మేరకు చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. చేనేత ఐక్య వేదిక ద్వారా కార్మికుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి కృషి చేయాలని వారిని ఆదేశించారు.

# రైతు కన్నీరు పెడుతుంటే

# బిఆర్ఎస్ నాయకులు చిందులు వేయడం సిగ్గుచేటు

### ప్రతి ఎకరాకు రూ.30 వేలు పరిహారం ఇవ్వాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

### - కలెక్టరేట్ ఎదుట బిజెపి శ్రేణుల ఆందోళన



కరీంనగర్ ,ఏప్రిల్26 (మనం న్యూస్): పంట నష్టపోయి రైతులు కన్నీరు పెడుతుంటే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు భరోసా కల్పించేది పోయి ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకుని చిందులు వేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కష్ణారెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలు ,వడ గళ్ళ వానలతో పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఎదుట బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంభవించిన అకాల వర్షాలు , వడగళ్ళ వానతో చాలా ప్రాంతాల్లో వరి పంట, మామిడి తోటలు , మిర్చి, కరబూజ, వివిధ రకాల కూరగాయల తోటలకు తీవ్రంగా నష్టం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం రైతులు కష్టించి పండించిన పంట నేడు చేతికిచ్చే సమయంలో అకాల వర్షం, వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి రావడం విచారకరమన్నారు.పంటలకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి తో పంట నష్టపోయి రైతులు కన్నీరు పెడుతుంటే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు భరోసా కల్పించేది పోయి ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకుని చిందులు వేయడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ జిల్లాలోని రామడుగు ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో రైతులకు ఎకరాకి రూ10వేలు చెల్లిస్తామని ప్రకటించిన నేటికీ అట్టి పరిహారం రైతులకు అందించిన దాఖలాలు లేవన్నారు.కేంద్రం ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం తీసుకువచ్చిందనీ రాష్ట్రంలో ఈ పథకం అమలు కాకుండా కెసిఆర్ ప్రభుత్వం మోకాలు అడ్డడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో నష్టపోయిన పంటలపై సమగ్ర సర్వే చేయించాలన్నారు. పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు రూ. 30వేలు తక్షణ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కళ్లెం వాసుదేవ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యం, జిల్లా ఆఫీస్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర జానపట్ల స్వామి ఎడమ సత్యనారాయణ రెడ్డి, సింగిరెడ్డి కృష్ణారెడ్డి,దుర్శెట్టి సంపత్, జాడి బాల్రెడ్డి, అన్నాడి రాజిరెడ్డి, సోమిరెడ్డి వేణు, బండ రమణారెడ్డి, మాడ గౌతంరెడ్డి , పెరుక శ్రావణ్, ముత్యాల జగన్ రెడ్డి,గడ్డం నాగరాజు, పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, నరహరి లక్ష్మారెడ్డి, ఆవుదుర్తి శ్రీనివాస్, ఆదిరెడ్డి ,జీడిమల్లేష్, దొడ్డి లక్ష్మీనారాయణ, ఏనుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాజపా ఎస్సీ మోర్చా కరీంనగర్ జిల్లానూతన కమిటీ నియామకం




కరీంనగర్,ఏప్రిల్26( మనం న్యూస్): బాజపా ఎస్సీ మోర్చా కరీంనగర్ జిల్లానూతన కమిటీలో పలువురిని నూతనంగా నియామకం చేస్తూ బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా రామటెండి అవినాష్(టింకు), అధికార ప్రతినిధులుగా అరికిల్ల సాగర్, గోదరి నరేష్, కార్యవర్గ సభ్యులుగా చింతల ఆంజనేయులు, కామెర రవి, కడమంచి యాదగిరి కాంపల్లి సందీప్ లను నియమించారు. బిజెపి ఎస్సీ మోర్చాను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన వారు మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ బిజెపి బలోపేతానికి కృషి చేస్తామని, తమ నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ , రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పుం బాషా, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రభారి వాసుదేవరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి



మంథని,ఏప్రిల్ 26 మనం న్యూస్ ః మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో మోతుకు సమ్మయ్య ఎస్/. రాజయ్యలకు చెందిన రూ.10 వేలు విలువగల మేక బుధవారం ఉదయం మేతకు వెళ్లి మేత మేస్తుండగా విద్యుత్ వైరు తగిలి షాక్ కొట్టడంతో మేక అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు సమ్మయ్య తెలిపారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులను సమ్మయ్య ఈ సందర్భంగా కోరారు.

## మాజీ ఫార్మర్ ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 26 మనం న్యూస్ ః బుధవారం రోజున మండలంలోని గంగారం గ్రామంలో ఫార్మర్ ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి 60వ జన్మదినోత్సవాన్ని ఈద జనసేన జిల్లా అధ్యక్షులు కూస సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈద శంకర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాదలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్,వార్డు సభ్యులు ఆవుల తిరుపతి,నాయకులు నేదురు రమేష్,గొడుగు సతీష్,ముసుకు తిరుపతి,ఆకారపు రమణారెడ్డి, ఇమ్మడి లక్ష్మణ్,జోడు చిన్న రమేష్,కలవేన లింగయ్య,జోడు చిన్న తిరుపతి,కుందేళ్ళ కుమార్,కుందేళ్ళ సతీష్,గరిగంటి మధునయ్య,ఈర్ల అయిలయ్య, తగరపు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి



ముత్తారం,ఏప్రిల్ 26 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని కాశిపల్లె గ్రామానికి చెందిన బాధితుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి లబ్ధిదారునికి 48 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగా తిరుపతి,లక్కారం గ్రామశాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్,వార్డు సభ్యులు స్వరూప,పోశాలు, లక్ష్మి,శ్రీనివాస్, సంపత్, స్వరూప, రాజు, కుమార్, నరేష్, బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్, రవి, కొమురయ్య, రాజు,గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్



కొత్తపల్లి ఏప్రిల్ 26( మన న్యూస్): గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో కొత్తపల్లి మండలంలో పంట నష్టపోయిన పంట పొలాలను అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గరిమ అగర్వాల్ మాట్లాడుతూ నష్టపోయిన పంట సర్వేను రెండు రోజుల్లో పూర్తిచేయాలని తద్వారా రైతులకు న్యాయం చేయగలుగుతామని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు కొత్తపల్లి పట్టణ మున్సిపల్, జిల్లా వ్యవసాయ అధికారి వి శ్రీధర్ , డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్ , తాసిల్దార్ వెంకట్ రెడ్డి వ్యవసాయ అధికారి రంజిత్ , ఏ ఈ ఓ రాము , ఆర్ ఐ నరసయ్య, వెంకట్ రెడ్డి , కౌన్సిలర్లు సత్యనారాయణ రెడ్డి, వేణుగోపాల్, టిజు బాబా. సుధాకర్ రైతులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు షీ టీమ్ ఉపయోగాలు, సైబర్ నేరాలపై బుధవారం షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎఎస్ఐ ప్రేమ్ దీప్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతి యువకులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మిత్రులకు, కుటుంబ సభ్యులకు, సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, డయల్ 100కి సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవచ్చన్నారు. మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో డయల్100, జిల్లా షీ టీమ్ నెంబర్ 87126 56425లో పిర్యాదు చేయవచ్చన్నారు. ఎలాంటి వేధింపులకి గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకి వచ్చి షీటీంని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు అండగా ఉంటాం

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని,ఏప్రిల్ 26 మనం న్యూస్ : అకాల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని వారికి అండగా ఉంటామని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. బుధవారం మంథని ఏఎంసి, గంగాపురి, కాల్వశ్రీరాంపూర్,పవర్ హౌస్ కాలనీ,అంగుళూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడుతూ ఆకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని వ్యవసాయ అధికారుల త్వరగా అంచనా వేయాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులకు నష్టాన్ని పరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేధిస్తామన్నారు. వరి ధాన్యం కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆమె సూచించారు. పంట నష్టం వివరాలను సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్,ఎంపీపీ కొండ శంకర్,ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి - పాపారావు,కొట్టే పద్మ-రమేష్,బిఆర్ఎస్



మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్,నాయకులు తగరం శంకర్ లాల్,నక్క నాగేంద్ర-శంకర్,సీఈవో మాడిడాల అశోక్ కుమార్,రైతులు ఉన్నారు.



## చదరంగం క్రీడాకారుడిని అభినందించిన మహిళభ్రూ శిశుశాఖ మంత్రి

ఎలిగేడు,ఏప్రిల్ 26 య మనం న్యూస్ : ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన జాతీయ చదరంగం క్రీడాకారుడు తాటిపల్లి విశాల్‌ను బుధవారం హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగే 1 ఫాస్ట్ తెలంగాణ గురుకలం ఆల్ ఇండియా ఫిడే రేటింగ్ టోర్నమెంట్లో ఆడుతున్న విశాలను తెలంగాణ మహిళా శిశుశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అభినందించారు. ఈ టోర్నమెంట్ లో మంచి ప్రతిభ సాధించాలని ఆమె విశాల్ ను ఆకాంక్షించారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



చిగురుమామిడి, ఏప్రిల్26( మనం న్యూస్ ) : చిగురుమామిడి శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా పంచామృత సహిత,అభిషేక పూజ కార్యక్రమాలను శ్రీ శ్రీ శ్రీ పూజ్య గురు హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా బుధవారం అత్యంత వైభవ పేతంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి కృపకు పాత్రులై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో హనుమాన్ మాల దీక్షపరులకు 9వ రోజు నిత్య అన్నదానములో భాగంగా ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి దంపతులు,సంజన రెడ్డి దామోదర్ రెడ్డి,సంతోష్ రెడ్డిలు అన్నదాన బిక్షను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కౌన్సిలర్ వాలా సుప్రజ నవీన్ రావు, నియోజకవర్గ నాయకులు పిడిశెట్టి రాజు,ఆలయ ధర్మకర్తలు, భక్తులు, కొలుగూరి మోహన్ రెడ్డి,తేరాల సత్యనారాయణ,చిట్టుమల్ల విశ్వనాథం,తేరాల అమర్,శివ,స్వామి,గణేష్, వేణు,పాల్గొన్నారు,

## సొంత ఖర్చులతో బోర్‌బావిని ఏర్పాటు చేసిన కౌన్సిలర్ కీర్తన



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 26 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులోని ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆ వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ నడుం బిగించారు. కీర్తన అత్తమ్మ దార్ల పద్మ జ్ఞాపకార్థం వార్డు ప్రజల కోసం బోరు బావిని సొంత ఖర్చులతో వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ రూపకల్పన చేసిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమ స్ఫూర్తితో ప్రజల నీటి సమస్యలు తీర్చే విధంగా తన సొంత ఖర్చులతో బోరు వేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆమెను అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రంను ప్రారంభించిన ట్రైని కలెక్టర్

శంకరపట్నం, ఏప్రిల్ 26(మనం న్యూస్): శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో చలి వేంద్రాన్ని బుధవారం ట్రైని కలెక్టర్ కలెక్టర్ లేనిన్ వత్సల్ టొప్పో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, జడ్పీటీసి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు 20 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

### రెండు పార్లమెంట్ స్థానాలివ్వాలి

### ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్



పెద్దపల్లి,(ప్రతినిధి) ఏప్రిల్ 26 మనం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి 20 అసెంబ్లీ,రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ప్రగతి ముత్స్యకార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 40 శాతం ఉన్నప్పటికీ సీట్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం తమ సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ ప్రతినిధులపై వేధింపులు పెరిగాయని,రాజకీయంగా అణగదొక్కాలని చూస్తున్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను,ఉన్నతస్థితిలో ఉన్నవారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ముదిరాజ్ కులస్థులను బిసి డి కేటగిరి నుండి తొలగించి బిసి ఏ గ్రూపులో చేర్చాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా తమకు అత్యధిక సీట్లను కేటాయించి సముచిత స్థానం కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తదుపరి తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన రాజేశం,ముదిరాజును నియమించి, నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సిరవేన స్వప్న,జిల్లా అధ్యక్షురాలు బండి రమాదేవి, నాయకులు పిడుగు క్రిష్ణ,ఎర్రం రాజు,కారుపాకల రమేష్,ఎర్రం లక్ష్మణ్,కందుల ఉదయ్‌కుమార్, సేగర్ల రమేష్,బండి శ్రీనివాస్,చొప్పరి రాజయ్య, గుండా లక్ష్మణ్, కొలిపాక నర్సయ్య, పసెడ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# 4 గ్రామాలలోనే 200 ఇందిరమ్మ ఇండ్లు చూపిస్తాం

## రాజకీయ సన్యాసానికి మీరు సిద్ధమా..?

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

మంథని,ఏప్రిల్ 26 మనం న్యూస్ : మంథని పట్టణంలోని బుధవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పేరుతో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ను విమర్శించడం సిగ్గుచేటన్నారు.గుర్తింపు లేని వాట్సాప్ న్యూస్ పేపర్ నీ పట్టుకొని కర్ణాటక రాష్ట్రంలో శ్రీధర్‌బాబు నేతృత్వంలో 100 కోట్లు చేతులు మారాయి అని తప్పుడు రాతలు రాపిస్తున్న నీకు ప్రజలు త్వరలోనే గుణపాఠం చెప్తారని వారు అన్నారు. మంథని మండలంలోని సూరయ్యపల్లె, కాకరపల్లి, ఎగ్లాస్పూర్,ఖానాపూర్ గ్రామాలలోనే 2 వందల ఇందిరమ్మ ఇల్లు చూపిస్తామని రాజకీయ సన్యాసం తీసుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. బహుజనవాదం అంటూ బహుజనుల పైన దాడులు చేయడం సరిఅయిన పద్ధతి కాదని బహుజనుడైన చల్ల నారాయణరెడ్డి పై చేసిన దాడిని నియోజకవర్గంలోని ప్రజలందరూ గమనించారని అన్నారు. రెండుసార్లు ప్రాణబిక్షపెట్టిన శ్రీపాదరావు,శ్రీధర్‌బాబులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశారని ఏదో ఒక బ్రిడ్జి కట్టి రోడ్డు వేసి అభివృద్ధి అంతా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ చేసినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. నిత్యం శ్రీధర్‌బాబు పేరును తీస్తూ జపంచేయడం మంచిది కాదని అభివృద్ధి పరంగా విమర్శించాలే తప్ప వ్యక్తి



గతంగా విమర్శంచడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సేగ్గం రాజేష్,యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,బీసీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు గిటికారీ కిషన్ జీ,ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.లక్ష పరిహారం అందించాలి

## టిడిపి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లాలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షాలకు వరి, మొక్కజొన్న,మిరప పంటల తోపాటు పండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నందున ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నష్ట పరిహారం సత్వరమే అందించి రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టిడిపి ప్రతినిధి బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. నష్టపోయిన రైతులకు పరిహారంతోపాటు రుణమాఫీ వర్తింపజేయాలని, భారీ నష్టం చవిచూసిన చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని ఆ వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా దాదాపు 25వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, పండించిన పంట చేతికివచ్చే సమయంలో వడగళ్ల వర్షాలు రైతులకు కడగండ్లను మిగిల్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురు గాలులు, ఉరుములు, మెరువులు, పిడుగుపాట్లతో వచ్చి పడుతున్న వడగళ్ల వర్షాలకు రైతులు బెంబేలెత్తిపోతున్నారని, వరి, మొక్కజొన్న పంటలు నేలకొరగగా, మిరప తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. కల్లాల్లోను, కొనుగోలు కేంద్రాల్లోను రాశులుగా పోసిన ధాన్యం వానలో కొట్టుకుపోగా, మిగిలిపోయిన కొద్దిపాటి ధాన్యం తడిసి ముద్దయిందని, కోతకు వచ్చిన మామిడి నేలరాలయన్నారు. కోత వచ్చిన దశలో వడగళ్ల వానలు పంటలను నేలపాలు చేయడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని, అప్పు చేసి పంటలకు పెట్టిన పెట్టుబడి రాకుండాపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో చొప్పదండి, గంగాధర, రామడుగు, బోయినపల్లి, కొడిమ్యాల తదితర మండలాల్లో వడగళ్ల వర్షాలు బీభత్సాన్ని సృష్టించాయని, అలాగే మానకొండూర్, తిమ్మాపూర్, ఇల్లంతకుంట, హుజూరాబాద్, జమ్మికుంట, చిగురుమామడి తదితర మండలాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని వివరించారు. జిల్లాలో అకాల వర్షాలు, వడగళ్ల వానలు సృష్టించిన విలయాన్ని తట్టుకోలేక రైతులు విలవిల్లాడుతున్నా జిల్లా అధికార యంత్రాంగం పట్టనట్టు వ్యవహరించడం భావ్యం కాదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి నష్టం అంచనాలు తయారు చేయకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా అధికారుల బృందాన్ని గ్రామాలకు పంపించి సర్వే చేయించాలని, పంట నష్టాలను అంచనా వేయించి సత్వరమే నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా నష్ట పరిహారాన్ని సత్వరమే అందించాలని, అలాగే గత వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలను కూడా ఇప్పుడే రైతులను పూర్తిస్థాయిలో అందించి ఆదుకోవాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లింపుల్లో జాప్యం జరిగితే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, చొప్పదండి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగం అంజయ్య, పార్టీ సీనియర్ నాయకులు గంగాధర కనకయ్య, మైలారం శ్రీనివాస్ రెడ్డి, ఓరుగల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు కేంద్రంలో పసికందు మృతి

### డ్యూటీ డాక్టర్ గైర్హాజరే కారణమని బంధువుల ఆందోళన



కరీంనగర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్రంలో బుధవారం మూడు రోజుల పసి కందు మృతి చెందింది. రాత్రి పూట విధులు నిర్వహించే వైద్యుడు గైర్హాజరు కావడం వల్లనే శిశువు మృతి చెందిందని పేర్కొంటూ బంధువులు ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బాధితుల కథనం ప్రకారం.. లక్షెట్టిపేటకు చెందిన హర్షిణి అనే మహిళ సోమవారం ఆడపిల్లకు జన్మనిచ్చింది. మంగళవారం పాపకు వేడిగా ఉండడంతో జ్వరం వచ్చిందన్న అనుమానంతో మాత శిశు కేంద్రంలోని పసిపిల్లల వార్డుకు తీసుకెళ్లారు. వైద్యం చేసిన తర్వాత కొంతసేపటికి పాప మరణించింది అనే విషయాన్ని పాప బంధువులకు తెలిపారు. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న తమ పాప నైట్ డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్లనే మృతి చెందిందని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. మాతా శిశు కేంద్రం ముందున్న ప్రధాన రహదారిపై సుమారు గంట సేపు రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ లక్ష్మి బాబు సిబ్బందితో చేరుకొని బంధువులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పసిపాప తల్లిదండ్రులు, బంధువులు ఆమె మృతదేహాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మాదక పదార్థాలకు బానిసలై

# జీవితాలను నాశనం చేసుకోవద్దు

### అదనపు డిసిపి శ్రీనివాస్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 26 (మనం న్యూస్): మాదక పదార్థాలకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని కరీంనగర్ అదనపు డిసిపి ఎస్.శ్రీనివాస్ అన్నారు. ఎక్కువశాతం మంది యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలను మొదట సరదాగా తీసుకుని తర్వాత బానిసలుగా మారుతున్నారని చెప్పారు. బుధవారం కమిషనరేట్ కేంద్రంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో మాదక పదార్థాలను బానిసలుగా మారిన యువతకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక పదార్థాలు సేవించిన మత్తులో యువత ఉన్మాదులుగా మారి హింసాయుత సంఘటనలకు పాల్పడుతున్నారన్నారు. మాదక పదార్థాలకు బానిసలుగా మారినట్లయితే వారి తల్లిదండ్రులు, కుటుంబం, స్నేహితులు, సమాజంపై వారి ప్రభావం పడుతుందని తెలిపారు. జీవితాలను ఉజ్వలంగా తీర్చుదిద్దుకోవాల్సిన వయస్సులో ఎక్కువశాతం యువత మాదక పదార్థాలు, ద్రవ్యాలకు బానిసలుగా మారడం వల్ల వారి జీవితాలు ఎందుకు పనిరాకుండా పోవడమే కాకుండా అభివృద్ధి కుంటుపడేందుకు కూడా కారణం అవుతున్నారని చెప్పారు. డ్రగ్ ఫ్రీ కరీంనగర్ లక్ష్యంతో పోలీస్ శాఖ కృషిచేస్తూ గంజాయి అక్రమ రవాణా, ఇతర మత్తుపదార్థాలు, పానీయాల నియంత్రణకు పకడ్బందీ చర్యలను తీసుకుంటోందని, ఇందులో భాగంగా అక్రమ రవాణాల నియంత్రణ కోసం తనిఖీలు, దాడులు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్ ఫ్రీ కరీంనగర్ ఏర్పాటులో అన్నివర్గాలకు చెందిన ప్రజలు భాగస్వాములు కావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదక పదార్థాలు, ద్రవ్యాలు అక్రమ రవాణాలకు పాల్పడినా, విక్రయించినా వారిపై కేసులు నమోదు చేయడంతోటు హిస్టరీ షీట్లను తెరుస్తామని స్పష్టం చేశారు. గంజాయితో పాటు ఇతర రకాల పదార్థాలు, ద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడంతో పాటు ప్రోత్సాహకరంగా నగదు పారితోషికాన్ని అందజేస్తామని ప్రకటించారు. గంజాయి, ఇతర రకాల మత్తుపదార్థాలకు విక్రయించిన, రవాణాకు పాల్పడిన వారిపై ఇప్పటి వరకు కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా 20 మందిపై పీడీయాక్ట్ ను అమలు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ప్రతాప్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ తిరుమల్, ఆర్ఐ సురేష్, వీణవంక ఎస్సై శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

### తడిచిన ధాన్యాన్ని కొనుగోలు

### చేసేలా చర్యలు చేపడుదాం

### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని,ఏప్రిల్ 26 మనం న్యూస్ : మంథని మండలంలోని సూరయ్యపల్లి,కాకర్లపల్లి,గోపాల్‌పూర్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎంపీపీ కొండ శంకర్,ఎఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్‌లతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు కేంద్రాలలో వర్షానికి దెబ్బతిన్న ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టకాలంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలు కొనుగోలు కేంద్రాల్లో తడిసి రంగు మారిన ధాన్యం నష్టతీవ్రతను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ద్వారా ప్రభుత్వానికి నివేధించి రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు. గాలి వానలు కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పల పూ టార్పాలిన్లు కప్పి ఉంచుకోవాలని ఆయన సూచించారు. తడిసిన ప్రతి గింజ కొనుగోలు జరిగేలా చర్యలు చేపడుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు చేరవేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎడ్ల పద్మ-బాపు,కెక్కర్ల సునీత,భీముని పుష్ప-వెంకటస్వామి,కన్నెబోయిన పద్మ-పద్మ కొమురయ్య,ఉపసర్పంచ్ మామిడి దేవేందర్,నాయకులు సుధాటి మొగిలి,మేడ శ్రీనివాస్,కొప్పుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి పార్టీలోకి పలువురు చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సునీల్‌రెడ్డి



మంథని,ఏప్రిల్ 26 మనం న్యూస్ : మంథని పట్టణంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో మంథని మండలంలోని అడవి అడవిసోమనపల్లి గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సునీల్‌రెడ్డి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్రమోడీ సుపరిపాలన,దేశ అభివృద్ధిని చేసి సునీల్‌రెడ్డి తో కలిసి పనిచేయాలని లక్ష్యంతో పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథని ప్రాంత ప్రజలు మార్పుకోరుకుంటున్నారని 40 సంవత్సరాలు కాంగ్రెస్,9 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలించిన మంథని ప్రాంతం ఎటు వంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని రానున్న ఎన్నికల్లో మంథనితో పాటు రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, మండల ఇంచార్జ్ వీరబోయిన రాజేందర్,సీనియర్ నాయకులఅలు బోగోజు శ్రీనివాస్,కోరబోయిన మల్లిక్,చెరుకుతోట సురేష్,బూడిద తిరుపతి, ఎల్కు సదానందం,కనుకుంట్ల సుధాకర్,కుర్మ శేఖర్,పాల్గొన్నారు.

## అర్అండ్ఆర్ సైట్‌లో నిధులు కేటాయించండి: ఆర్డీవోకు వినతి



రామగిరి,ఏప్రిల్ 26 మనం న్యూస్ : రామగిరి మండల రత్నాపూర్ గ్రామంలో సింగరేణి ఏర్పాటు చేస్తున్న ఆర్ అండ్ ఆర్ సైట్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని బుధవారం మంథని ఆర్డీవో వీరబ్రహ్మాచారిని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. సబ్ స్టేషన్ ప్రాంతంలో 20 గుంటల భూమిని ఆరోగ్య కేంద్రంకు మంజూరుచేయాలని సర్పంచ్ ప్రతిమ కోరారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని ఆమె కోరారు. దీనికి సంబంధించి ఆర్డీవో కు వినతి పత్రం అందించారు. ఈ సమావేశంలో సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ కనవేనా ఐలయ్య,డిప్యూటీ మేనేజర్ కోలా శ్రీనివాస్‌గౌడ్,జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల, విద్యుత్ సంస్థ ఆపరేషన్ డీఈ శివరాములు,కన్స్ట్రక్షన్ డీఈ జూపల్లి రామచంద్రరావు,ఆపరేషన్ ఏడీఈ హేమచంద్ర,కన్స్ట్రక్షన్ ఏడీ ఈ విజయ్ గోపాల్‌సింగ్,టెక్నికల్ ఏఈ రామస్వామి పాల్గొన్నారు.

# బహుజన హక్కుల రక్షణకే ఆవిర్భవించిన డీఎస్పీ

**డీఎస్పీ జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహారాజ్,కో-కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్**

**చలో హైదరాబాద్ ఏప్రిల్ 30 న స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ... ముగింపు సభ ప్రచార పత్రుల ఆవిష్కరణ**

పెద్దపల్లి(ప్రతినిధి) ఏప్రిల్ 26 మనం న్యూస్ : బహుజనుల హక్కుల రక్షణకు ఆవిర్భవించిన దళిత్ శక్తి ప్రోగాం సంస్థకు రాష్ట్రంలో ప్రజాదరణ పెరుగుతుందని సంస్థ జిల్లా కన్వీనర్ కనకం గణేష్ మహారాజ్,జిల్లా కో-కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహారాజ్ లు అన్నారు. డా.విశారదన్ మహారాజ్ చేపట్టిన 10 వేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర ఏప్రిల్ 30 నాటికి పూర్తవుతుందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీల రాజ్య స్థాపనకై ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని కాన్షీరాం రణస్థలం.సరూర్‌నగర్ క్రీడామైదానం,ఎల్బీనగర్ యందు చే పట్టనున్న ముగింపు సభకు జిల్లా నలుమాలల నుండి పెద్ద సంఖ్యలో బహుజనులు తరలివచ్చి స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ముగింపు సభ ప్రచార పత్రులను జిల్లా దళిత్ శక్తి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఎంతోకాలంగా,ఎన్నో రూపాల్లో ఎన్నో పోరాటాలు జరిగాయని,ఆ ఉద్యమాలన్నీ ఆగ్రకులాల నాయకత్వంలోనే జరిగాయన్నారు. అందుకని ఇక్కడ ఎన్ని ఉద్యమాలు జరిగినా 10 మంది ఉన్న అగ్రకులాల చేతిలోనే అధికారం- సంపద చెక్కు చెదరకుండా ఉందని పేర్కొన్నారు. 90 శాతం మంది ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలకు అధికారం అందకుండా పక్కా ప్రణాళికతో అణచివేసి పేదరికంలోకి నెట్టారని విమర్శించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలను సంఘటితం చేసి స్వరాజ్య స్థాపన చేయడమే ధ్యేయంగా డీఎస్పీ ముందుకు వెలుతుందన్నారు. దీనిలో భాగంగానే స్వరాజ్య పాదయాత్ర



ముగింపు సభ చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత్ శక్తి ప్రోగ్రాం జిల్లా నాయకులు ఆవునూరి సతీష్,మహారాజ్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శనిగరం రాము,ఉపాధ్యక్షుడు ఏదుల శంకర్,మండల ప్రధాన కార్యదర్శి శనిగరం కృష్ణ,క్యాదాసి రమేష్,కండె రవీందర్ మహారాజ్,మంథని మండల ఇంచార్జ్ మంథని సుధాకర్,బొంతల సుధాకర్,బొంతల రాజేష్,ఇరుగురాల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పూర్తయిన కంటి వెలుగు

## వైద్య సిబ్బందిని సన్మానించిన చైర్‌పర్సన్ సునీత రమేష్‌గౌడ్

సుల్తానాబాద్,ఏప్రిల్ 26 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో విజయవంతంగా పూర్తయిందని చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ లు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గత పరిధిలోని గత మూడు నెలల నుండి అన్ని వార్డులతో పాటు 15 వ వార్డులో కంటి వెలుగు పూర్తి కావడంతో చైర్‌పర్సన్ వైద్యసిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మందులు అద్దాలను అందిస్తూ అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు చేయనటువంటి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో తెలంగాణ రాష్ట్రానికి దేశావ్యాప్తంగా పేరు తీసుకువచ్చారని అన్నారు. ఏ రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలేదని తెలంగాణలో అమలవుతున్న పథకాలను దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాల ప్రజలుకోరుకుంటున్నారని దీనిని గ్రహించిన ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి దేశంలోని నలుమూలలకు త్రాగు సాగునీరు అందించే విధంగా బిఆర్ఎస్‌ను స్థాపించి దేశం నలుమూలల విస్తరింప చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. అందులో భాగంగా రానున్న రోజులలో ప్రజలందరూ కేసీఆర్ కు



వెన్నుదన్నుగా నిలిచి తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిదురుతున్నారన్నారు.అందులో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ ను ఐదుకోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచారని రానున్న రోజుల్లో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ నిత్యం తాగునీరు అందించే దిశగా పాలకవర్గంను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజశేఖర్,డాక్టర్ శ్రీజ,హెచ్ఇ ఓ శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు రేవల్లి తిరుపతి,దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్,మేనేజర్ అలీముద్దీన్,ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అధ్వాన్నంగా మారిన బిసిల బతుకులు

## బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేషం

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 26 (మనం న్యూస్): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బిసిల బతుకులు మారుతాయని ఆశిస్తే, బిఆర్ఎస్ పాలనలో మరింత అధ్వాన్నంగా మారాయని బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ ఆరోపించారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్‌లో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్‌లతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంక్షేమాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల 90 వేల 396 కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం బీసీల అభివృద్ధి కోసం 6వేల229 కోట్ల ను కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర జనాభాలో 54 శాతమున్న బిసిలకు ఐదు శాతం బడ్జెట్ కేటాయిస్తే బిసిల అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 బిసి ఫెడరేషన్‌లుంటే వాటికి నిధులు కేటాయించకుండా ఉత్సవిగ్రహాలుగా మార్చారని ఆగ్రహం వ్యక్త చేశారు. బిసి సబ్సిడీ రుణాల



కోసం ఐదు లక్షల డెబ్బై ఐదు వేల మంది దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు రుణాలు మంజూరు చేసిన పాపాన పోలేదని మల్లేశం పేర్కొన్నారు. రుణాల కోసం బిసి సంక్షేమ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకున్న నాథుడే కరవయ్యాడని ఆవేదన వ్యక్తవ చేశారు. బిసి సబ్ ప్లాన్ కు చట్టబద్ధత తీసుకొస్తామని 2017లో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి ఆరేళ్లు దాటినా, ఇప్పటివరకు దానిపై ఎలాంటి చర్చ జరగలేదని గుర్తు చేశారు. తక్షణమే బిసి సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత తీసుకురావాలని, బిసి బందు పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బిసి యువజన సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆల్గాం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం

బిసి సంక్షేమం సంఘం కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సందబోయిన ప్రసాద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా జంగాలపల్లి శ్రీనివాస్, తౌంటి లక్ష్మయ్య, కార్యదర్శి గా నాంపల్లి లక్ష్మయ్యలను నియమిస్తున్నట్లు ప్రకటించి, నియమాకపు పత్రాల ను అందజేశారు.